తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ప్రధాని మోదీకి ఘన స్వాగతం



రేణిగుంట, మే 8 ప్రభాతవార్త: భారత ప్రధాని మోదీకి రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి భారత వాయుసేన విమానంలో ప్రధాని రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఆయనకు పలువురు బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. రన్‌వే నుంచి నేరుగా రాజంపేట హెలిప్యాడ్‌కు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. అక్కడ కార్యక్రమాల్లో పాల్గొని మరల అదే హెలిక్యాప్టర్‌లో రాజంపేట నుంచి రేణిగుంటకు వచ్చారు. అనంతరం భారత వాయిసేన విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్లారు.

## ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

గూడూరు, మే 8, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గూడూరులోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలి టేషన్ సెంటర్‌లో 2480 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అక్కడ ఎలాంటి ప్రచారాలు జరగకుండా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఓటు వేసే ఉద్యోగుల వివరాలు పరిశీలించిన తరువాతే వారిని కేంద్రానికి అనుమతించారు.

# నాడు తండ్రులు - నేడు తనయులు....!

(ప్రభాతవార్త - తిరుపతి)

చిత్తూరు,తిరుపతి జిల్లాల పరిధిలోని మొత్తం 14 నియోజక వర్గాలలో ఈ ఎన్నికలలో ఓ విచిత్రం చోటు చేసుకుంది. మొత్తం 14 నియోజకవర్గాలలో 7 నియో జకవర్గాలలో గతంలో వారి తండ్రులు పోటీచేసిన స్థానాలలో ప్రస్తుతం వారి తన యులు పోటీ చేస్తున్నారు.రెండు తరాల రాజకీయాలు చాలా అరుదుగా కనిపి స్తున్న నేటి రోజుల్లో మూడు నియోజకవర్గాలలోనూ మొదటితరం నాయకులు కన్ను మూశాక వారి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న వారు కొందరైతే,కొందరు ఇంకా క్రియాశీల రాజకీయాలలోవుంటూనే తమ వారసులను రాజకీయ రంగంలో దింపి వెనుకనుంచి రాజకీయాలను నడుపుతున్న వారు మరికొందరు. ఒక్కో నియోజకవర్గం వారిగా పరిశీలిస్తే తిరుపతి జిల్లాలోని వెంకటగిరి నియోజక వర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీచేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తండ్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాలను శాసించినవ్యక్తి. మంత్రిగా, కేంద్రమంత్రిగా, ముఖ్య మంత్రి రాజకీయాలలో చురుగ్గావున్న ఆయన సతీమణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కూడా ఒకప్పుడు రాష్ట్రమంత్రిగా ఒకవెలుగువెలిగిన వారే. వారి తనయుడు ఈఎన్నికలలో వైకాపా వెంకటగిరి అభ్యర్థిగా రంగంలో వున్నారు. ఆయనకు పోటీగాతొలుత తెలుగుదేశం అభ్యర్థిగా కురుగుండ్ల లక్ష్మీసాయి ప్రియను ఎంపికచేసిన అధిష్టానం మళ్ళీ కురుగుండ్ల రామకష్ణ వైపే మొగ్గు చూపింది. ఇక సూళ్ళూరుపేట తెలుగుదేశంఅభ్యర్థిగా డాక్టర్ నెలవల విజయశ్రీ పోటీలోవున్నారు. ఆమె తండ్రి నెలవలసుబ్రమణ్యం ఒకప్పుడు సూళ్ళూరుపేట ఎమ్మెల్యేగా,తిరుపతి ఎంపిగా పనిచేశారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం విషయానికి వస్తే తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల



సుధీర్ రెడ్డి తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నుంచి ఎమ్మెల్యేగా,మంత్రిగా పనిచేసి తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన తండ్రి బొజ్జలగంగసుబ్బరామిరెడ్డి కూడా శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా పని చేశారు.మూడో తరం ప్రతినిధిగా సుధీర్‌రెడ్డి రంగంలో వున్నారు.తిరుపతి విష యానికి వస్తే తిరుపతి అసెంబ్లీ వైకాపా అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తండ్రి ప్రస్తుతం తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యేగా,టిటిడి ఛైర్మన్‌గా వున్నారు. చంద్రగిరి నియోజకవర్గం వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తండ్రి కూడా ప్రస్తుతంచంద్రగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా వున్నారు.ఆయనను పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పంపడంతో ఆయన స్థానంలో తనయుడు మోహిత్‌రెడ్డి పోటీలో వున్నారు. చిత్తూరు జిల్లా విషయానికి వస్తే నగరి నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా బరిలో వున్న గాలి భానుప్రకాష్ తండ్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు నగరి, పుత్తూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేశారు.గంగాధరనెల్లూరు నియో జకవర్గం విషయానికి వస్తే వైకాపా అభ్యర్థిగా పోటీచేస్తున్న కళత్తూరు కృపాలక్ష్మి ప్రస్తుత ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి రాజకీయ వారసురాలిగా బరిలో వున్నారు.ఇలా మొత్తం ఏడు నియోజకవర్గాలలో వెంకటగిరి,శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాలలో తండ్రులు కన్నుమూశాక వారి వారసత్వాన్ని అంది పుచ్చుకోగా,తిరుపతి, చంద్రగిరి,సూళ్ళూరుపేట, గంగాధర నెల్లూరు నియోజకవర్గాలలో తండ్రులు ఇంకా క్రియాశీలకంగా వుంటూ తమ వారసులను రంగంలో దింపారు. వీరిలో శ్రీకాళహస్తి,నగరి తెలుగుదేశం అభ్యర్థులు బొజ్జల సుధీర్‌రెడ్డి, గాలిభాను ప్రకాష్‌లు 2019 ఎన్నికలలో పోటీచేసి ఓటమిపాలయ్యారు.వారికి ఇది రెండవ ఎన్నిక కాగా, చెవిరెడ్డిమోహిత్‌రెడ్డి ( చంద్రగిరి), భూమన అభినయ్‌రెడ్డి (తిరుపతి) కృపాలక్ష్మి ( గంగాధరనెల్లూరు), నెలవల విజయశ్రీలకు ఇదే మొదటి ఎన్ని కలు. ఇక చివరగా కుప్పం వైకాపా అభ్యర్థి భరత్ కూడా తండ్రి వారసత్వాన్ని అంది పుచ్చుకున్న వ్యక్తే కావడం గమనార్హం ఆయన తండ్రి,ఐఎఎస్ అధికారి చంద్రమౌళి కుప్పంనుంచి నారాచంద్రబాబు నాయుడు మీద పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తరం మారిన నాయకులను ఓటర్లు ఎలా ఆదరిస్తారో చూడాల్సి వుంది.

### ప్రజల సొమ్ము తినే దొంగ నాయకులు కావాలా..

# సంపద తెచ్చి పెట్టే నాయకుడు కావాలా

**- చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి**
**-దుర్మార్గులను గద్దె దించేందుకే కూటమి ఏర్పాటు**
**- ప్రజా ప్రభుత్వ స్థాపనే అజెండా !!**



గిరిజనమహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

ప్రజల సొమ్ము తినే దొంగనాయకులు కావాలా, ప్రజలకు సంపద తెచ్చిపెట్టే నాయకుడు కావాలా అనేది ప్రజలు తేల్చుకోవాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం రామకుప్పం మండలంవీర్నమల గ్రామంలో గిరిజన మహిళలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. దుర్మార్గులను గద్దె దించేందుకే తెదేపా, జనసేన, బిజెపి కూటమి ఏర్పాటైందన్నారు. కూటమిలో పార్టీల జెండాలు వేరయినా ప్రజాప్రభుత్వ స్థాపనే కూటమి అజెండా అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ రాక్షస పాలన అంతానికి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రాన్ని కట్టుబట్టలతో రోడ్డున పడేస్తే రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపేందుకు చంద్రబాబు అహర్నిశలు కష్టపడ్డారన్నారు. చివరకు కుటుంబాన్ని సైతం పట్టించుకోలేదన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రజల జేబులకు చిల్లులు పెట్టి తమ జేబులు నింపుకుంటోందని విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారన్నారు. వైకాపా రాక్షస పాలనలో తెదేపా కార్యకర్తలు అనేక నిర్బంధాలు, అక్రమ కేసులు ఎదుర్కొన్నారన్నారు. ప్రతిపక్ష కార్యకర్తలను ఇబ్బందులు పెట్టడం తప్ప వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదని, యువతకు ఉద్యోగాలు లేవన్నారు. ఇష్టమొచ్చిన చట్టాలు, పథకాలు తేవడం వాటి చాటున ప్రజల్ని దోచుకోవడం అలవాటుగా మారిందన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛను కలిపించేందుకు అనేక పథకాలు, డ్వాక్రా సంఘాలు బలోపేతం చేశారన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో మహిళలకు ఉపయోగపడే పథకాలు రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, మునసా ్వమి, పట్ర నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు ఆంజనేయరెడ్డి, నరసింహులు, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీతాతయ్యగుంట గంగ జాతరకు

## ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

తిరుచానూరు, మే 8 ప్రభాతవార్త: మే 14 నుంచి 22 తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్యగుంట గంగమ్మజాతరకు సంబంధించి సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, డీఆర్‌వో పెంచల్ కిషోర్ సంబంధిత శాఖల అధికారులతో కలసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మతల్లి జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతరకు సంబంధించి సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లుచేపట్టాలని తెలిపారు. రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**న మే 14న మంగళవారం చాటింపు**

15 తేదీ బుధవారం బైరాగి వేషం, 16న గురువారం బండ వేషం, 17న శుక్రవారం తోటి వేషం, 18న శనివారం దొరవేషం, 19న ఆదివారం మాతంగి వేషం, 20న సోమవారం సున్నపు కుండలు, 21న మంగళవారం గంగమ్మజాతర సప్పరం, 22న బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని జాతర నాడు సుమారు రెండు లక్షల మందికిపైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందకు తగినట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, డీఆర్‌వో పెంచల్ కిషోర్, దేవాదాయ శాఖ మల్టీజోన్ 2 రీజనల్ జాయింట్ కమిషనర్ ఎండోమెంట్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి, ఈవో మమత అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా తాయిలాలు పట్టివేత

### 3250 చీరలు పట్టివేత

శ్రీకాళహస్తి,మే 8 ప్రభాతవార్త



గోడౌన్‌లో ఉన్న చీరల బస్తాలు దృశ్యం

శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో ఓటర్లకు తాయిలాలను అందజేసే కార్యక్రమాల్లో నాయకులు తలమునకలై ఉన్నారు. అయితే బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలో మహిళలకు పంపిణికిసిద్ధం చేసిన 3250 చీరలను పట్టుకున్నట్లు సిఐ రారాజు వివరించారు.కాగా రేణిగుంటలో కూడా భారీ ఎత్తున చీరలు పంపిణి చేసినట్లు సమాచారం అందింది.శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచులక్ష్మీకాలనీ పక్కనే ఓ గోదాములో పంపిణికి సిద్దం చేసి ఉంచారు. ఈ సారి ఎన్నికల్లో ముఖ్యంగా మహిళా ఓటర్లకు భారీ ఎత్తున తాయిలాలు అందించుటకు మూడునెలలుగా ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. అవకాశం ఉన్న చోటల్లా ప్రధాన పార్టీలు మద్యం, తాయిలాలు దాచి పెట్టినారు.పంపిణికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి సమీపంలోనిఓ గోదాములు దాచి ఉంచిన వైకాపాకు చెందిన 3250చీరలను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ రారాజు వివరించారు.అలాగే రేణిగుంటలో కూడా చీరలనుస్వాధీనం చేసుకున్నట్లు సమాచారం అందింది.

## రాష్ట్రాన్ని కల్తీమద్యం..గంజాయిమయంగా మార్చారు

రామకుప్పం, మే 8 ప్రభాతవార్త

ప్రజలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ ్వరి పేర్కొన్నారు. బుధవారం రామకుప్పం పట్టణంతో పాటు బందార్లపల్లి, పెద్దగరిగపల్లి, పల్లికుప్పం, పిఎంకె తాండా, వీర్నమల,89 పెద్దూరు, గోవిందపల్లి తదితర గ్రామాల్లో ఆమె పర్యటించి రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. దాడులు, దౌర్జన్యాలు మహిళలపై అధికమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై గంజాయి మత్తులో అత్యాచారాలు జరిగాయన్నారు. రాష్ట్రంలో ముప్పై వేలమంది మహిళలు అదృశ్యమయ్యారన్నారు. దీనిపై ప్రభుత్వానికి చీమకుట్టినట్లు సైతం లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకునే స్థితి నెలకొందన్నారు. ఇసుక, మద్యం, భూకబ్జాలు, మైనింగ్‌తో రాష్ట్రాన్ని వైకాపా నేతలు దోచుకున్నారన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆరేళ్ల బాలికపై ఓ యువకుడు అత్యాచారం చేశాడని అదే సమయంలో ఆ యువకుడ్ని పోలీసులు అదుపులో తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారని మరుసటి రోజే ఆ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని అది చంద్రబాబు పాలనలో నిందితులకు ఉండే భయం అన్నారు. నేడు రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు.

అత్యధిక ఓట్లు వచ్చే బూత్‌ను దత్తత తీసుకుంటా :

కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చే బూత్ ప్రాంతాన్ని తాను దత్తత తీసుకుంటానని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం అభివృద్ధి చెందాలన న్నదే తమ అభిమతమన్నారు. ఏడు సార్లు కుప్పం ప్రజలు చంద్రబాబునాయుడు గెలిపించి ముఖ్యమంత్రి చేశారని కుప్పం ప్రజలకు తాము రుణపడి ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్,మునస్వామి,పట్ర నారాయణ, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు ఆంజనేయరెడ్డి, నరసింహులు, నందారెడ్డి, రామూర్తి, చలపతి, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.సి.ల మూగనోము..!?

**శివయ్య ఆలయంలో పనిచేయని ఎ.సిలు**
**నాణ్యతలేని వంటూ ఆరోపణలు**

( ప్రభాతవార్త - తిరుపతి )

ప్రసిద్ధిచెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొందరు తీసుకునే నిర్ణయాల వల్ల అటు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే...అటు ఆలయ ప్రతిష్టను మసక బారేలా చేస్తున్నాయి.ఎక్కడో తెలియని ' మన'వాళ్ళే అనే బంధం అందరికీ చెడ్డపేరు తెచ్చేలా మారుతోంది.వివరాల్లోకి వస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కానుకలతో అదే భక్తుల కోసమని ఏర్పాటు చేస్తున్న సదుపాయలలో డొల్ల తనం కనిపిస్తోంది.ఆలయంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఎ.సిల నిర్వహణ,పర్యవేక్షణ బాధ్యతను అధికార పార్టీ ఓ ప్రైవేట్ వ్యక్తికి అప్పగించింది. ఆలయంలోని పలు ఎ.సిలుఎప్పూడూ మూగనోమునే పాటిస్తాయి.అత్యధిక శాతం ఎ.సిలు పనిచేయడం లేదని భక్తులుఆరోపిస్తున్నారు.ముఖ్యంగా పరిపాలనా భవ నంలో అతిథులు వేచి వుండే హాల్‌లో ఎసిలు పనిచేయడంలేదు.దీంతో



ఫ్యాన్లు వినియోగం ఎక్కువగా వుండి తరచూ కండెన్సర్లు దెబ్బతింటున్నాయి. అలాగే స్వామిఅమ్మవార్ల గర్భగుడుల్లో, రూ.500,750, 1500ల రాహుకేతుదోష నివా రణ మండపాల్లో ఏర్పాటు చేసిన ఏసిలు ఎప్పుడు పని చేస్తాయో ఎప్పుడు పని చేయవో తెలియని స్థితి నెలకొంది. సుమారు గంట పాటు పూజలు చేసుకునే భక్తులు ఎండలకు హాలులో కూర్చోలేక పోతున్నారు. ఉదయం నుంచి చల్లగా ఉండే ఆలయం మధ్యాహ్నం 12 తరువాత నిప్పుల కొలిమిగా మారుతోంది. ఇక సాయంత్రం హోరతులకు,మహాన్యసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు పాల్గొనే భక్తులపరిస్తితిఊహాతీతంగాఉంది. ఇక ఎసి మిషన్లు అన్నీ నాసిరకమే. ఎసి మీద మాత్రం కంపెనీ పేరు ఉంటోందని,లోపల అంతా అసెంబుల్డ్ సెట్ అనే ఆరోపణలున్నాయి. దీంతో ఏర్పాటు చేసిన కొన్ని రోజులకే మరమ్మతులకు రావటం మళ్ళీమరమ్మతులపేరిటబిల్లులపై బిల్లులు పెడుతూఆలయ ఆదాయానికి అనవ సర ఖర్చులు పెట్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ పరిస్థితికి కారణాలను అన్వే షించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# పల్లెల్లో ఓ రేటు...!

# పట్టణానికి వస్తే సప'రేటు'..!?



శ్రీకాళహస్తి,మే 8 ప్రభాతవార్త

ఐదేళ్ళ ప్రజల భవిష్యత్తు కొనుగోలుకు రాజకీయ నాయకులు సిద్ధమయ్యారు. ఇటు అమ్ముకోవటానికి ఓటర్లు కూడా సిద్ధమవుతున్న నేపథ్యంలో పల్లెల్లో ఓటుకు ఓ రేటు నిర్ణయించారు. పల్లెల్లో ఒక ఓటుకు రూ.1500గా ఖరారు చేసి బుధవారం రాత్రి నుంచి ఓటర్లకు గుట్టుచప్పుడు కాకుండా తలుపు తట్టి అంది స్తున్నట్లు తెలుస్తోంది. ఇక పట్టణానికి వస్తే 2వేల రూపాయలుగా నిర్ణయించి నట్టు చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్లు 2,48, 536.స్త్రీలు1,28,549,పురుషులు 1,19,973,ఇతరులు 14 వున్నారు.కొత్తగా నమోదైన ఓటర్లు 6640.సర్వీసు ఓటర్లు 97 మంది ఉన్నారు.ఎన్ఆర్ఐ ఓటర్లు 21,వికలాంగులు 3278 మంది ఉన్నారు.85 సంవత్సరాలకు పైబడిన ఓటర్లు 653 మంది ఉన్నారు. వారు 293 పోలింగ్ బూత్‌లలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. నియోజకవర్గంలోని రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తిరూరల్, అర్బన్, తొట్టంబేడు మండలాల్లో డబ్బు పంపిణికి సంబంధించి ఓ పార్టీ తన అనుచరుల్ని ఏర్పాటు చేసుకోగా మరో పార్టీ తాము అందించే సొమ్ములు ఖచ్చితంగా ఓటర్లకు చేర్చటానికి సాఫ్ట్‌వేర్‌ఇంజనీర్లనురప్పించుకున్నారు.ఇరువర్గాలు పోల్‌మేనేజ్‌మెంట్ కు సిద్దం అయ్యారు.అయితే పట్టణంలో ఓ పార్టీ కనీసం రూ.3వేలు ఇవ్వాలనే మీమాంశలోఉండగామరో పార్టీ రూ.1500లకు ఫిక్స్ అయినట్లు చర్చించుకుంటు న్నారు. ఇక ఇప్పటికే ఎక్కడికక్కడ మందు తరలించి పంపిణికి సిద్దం చేసారు.


**ఎవరికి వారు గెలుపుపై ధీమా:**

శ్రీకాళహస్తిలో ఎవరికి వారు గెలుపుపై ధీమాతో ముందుకు వెళుతున్నారు. అధికారపార్టీ నుంచి పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంఎల్ఏ తాము చేసిన సహాయాలు, అందించిన సహకారం,తాము అందుబాటులో ఉండటం,అన్ని వర్గాలకు ఐదేళ్ళ పాటు అందించిన తాయిలాలు తమకు విజయం చేకూరుస్తాయని ఆ పార్టీ ధీమాగా వుంది.ఈ మేరకు గ్రామాల్లో 'పోల్‌మేనేజ్ మెంట్‌ను' సిద్ధం చేసుకుంcటు న్నారు. ఇక గత ప్రతిపక్ష అభ్యర్థి నియోజక వర్గంలో గత ఐదేళ్ళ పాలనపై విమర్శలుచేస్తూ, ప్రజలుఎదుర్కొంటున్న సవస్యను పేర్కొంటూ ప్రజల్లో ప్రభుత్వ ంపై చోటు చేసుకున్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోడానికి యత్నిస్తున్నారు. ఇలా ఎవరి ధీమాలో వారు వున్నారు.

# కొండేపాటి...మంత్రాంగంలో ఘనాపాటి...!

**టిడిపి అభ్యర్థులకు అండగా కొండేపాటి గంగాప్రసాద్**





బాలకృష్ణ ప్రచారంలో గంగాప్రసాద్, చంద్రబాబుతో గంగాప్రసాద్

(ప్రభాతవార్త-సూళ్ళూరుపేట)

ఆయనకు పార్టీ అంటే ప్రాణం..అంతకుమించి చంద్రబాబు అంటే అమితమైన పిచ్చి.. అధిష్టానం ఆదేశిస్తేచాలు యుద్ధప్రాతిపదికన ఆచరణలో పెట్టే వ్యక్తి .. ఆయనే కొండేపాటి గంగా ప్రసాద్. శ్రమిస్తేనే ఉజ్వలభవిష్యత్ అనే నానుడిని నిజం చేస్తూ కష్టపడి పనిచేస్తూ పలు రాష్ట్రాల్లో వ్యాపారాలను విస్తరించడమే కాకుండా అంచలంచెలుగాఎదుగుతూఓపారిశ్రామికవేత్తగాప్రత్యేకస్థానాన్నిఏర్పరచు కున్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగే స్వభావం కలిగిన గంగాప్రసాద్ ఆయా రాష్ట్రాలలో వ్యాపార పరంగా తన పనులు చేసుకుంటూనే అక్కడపనిచేసే ముఖ్య మంత్రులతో సత్స ంబంధాలనుఏర్పరచుకున్నారు.పార్టీలోని అన్ని వర్గాలను సమన్వయం చేయ డం లోనూశ్రేణులకు దిశదశనిర్దేశం చేయడంలో ఆయనదిట్ట. సూళ్లూరుపేట, గూడూ రు, సత్యవేడుతోపాటుస్వయానాతనవియ్యంకుడుపోటీ చేస్తున్నవెంకటగిరి నియోజక వర్గాలలో అన్నీతానై వ్యవహరిస్తూ అభ్యర్థులకు అండగా ఉంటున్నారు. వారినివిజయతీరాలకుచేర్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. పార్టీలోని అసమ్మతి వాదులను బుజ్జగించి వారిని కార్యోన్ముఖులను చేయడం, ప్రత్యర్థి పార్టీలోని అసమ్మతివాదులను తీసుకొచ్చి వారిని పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయించడంలో ఆయనకృషి ప్రశంసనీయం. సూళ్లూరుపేటలో నెలవల విజయశ్రీ, గూడూరులోపాశింసునీల్‌కుమార్,వెంకటగిరిలో కురుగొండ్ల రామకృష్ణ, సత్యవేడులో కోనేటి ఆదిమూలం గెలుపుబాధ్యతలను భుజాన వేసుకొని అహర్నిశలు శ్రమిస్తున్నారు.ఆయన పార్టీకి ప్రసాదంలాంటి వారు. తన సారధ్యంలో నాలుగు నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల కోసం తాము చేస్తున్న కృషిఫలిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైకాపా ట్రాప్‌లో పడొద్దు

- ప్రజా శ్రేయస్సు కోరి ఎన్డీఏ కూటమికి పట్టం కట్టండి
- కొండకిందపల్లి రోడ్‌షోల్‌లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**
జరుగనున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైకాపా నాయకులు సరికొత్త డ్రామాలకు తెరతీశారని, వైకాపా నాయకుల ట్రాప్‌లో పడవద్దని చిత్తూరు తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. పూతలపట్టు నియోజకవర్గం అయ్యప్ప గారిపల్లి పంచాయతీ కొండకిందపల్లిలో తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థి ప్రసాదరావు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని సంకల్పించారన్నారు. మహిళా సాధికారిత కోసం స్త్రీశక్తి పేరుతో పథకంకు శ్రీకారం చుట్టనున్నారని, అన్నదాతకు అండగా నిలవడానికి ఏడాదికి పెట్టబడి నిధి కింద 20,000 రూపాయలు ఇవ్వనున్నారన్నారు. అలాగే పల్లె ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కార మార్గం చూపుతామన్నారు, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి తాను తగిన చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము సిద్ధంగా వున్నామని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే చంద్రబాబు నాయకత్వంను బలపరచి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు కొండకిందపల్లి గ్రామంకు వెళ్ళిన చిత్తూరు తెలుగుదేశం పార్టీమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు, పుష్పాలతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు శంకర్‌నాయుడు, ప్రభాకర్ నాయుడు, మోహన్‌నాయుడు, హేమగిరి నాయుడు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## 13నుంచి మృత్యుంజయేశ్వరస్వామికి బ్రహ్మోత్సవాలు

**చౌడేపల్లి, మే 8 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఅభీష్టధ మృత్యుంజయేశ్వరస్వామికి బ్రహ్మోత్సవాలను ఈనెల 13నుంచి 25వరకు నిర్వహించనున్నట్లు ఇఓ కమలాకర్, ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు తెలిపారు. 13న ఆలయం తరపున గణపతి ప్రార్థన, అంకురార్పణ, 14న పద్మశాలి కులస్థులచే ధ్వజారోహణం, రాత్రి విశ్వబ్రాహ్మణ కులస్థులచే సింహవాహనము, 15న అశోక్‌కుమార్, సుదర్శన వారిచే రాత్రి యాళివాహనము, 16న ఆర్యవైశ్యసంఘం వారిచే శేషవాహనము, 17న సజ్జనకులస్థులచే రావణవాహనము, 18న రామనాథంచే పగలు ఇత్తళి వాహనము, రాత్రి తుంగా వంశీయులు వెంకటేష్‌బాబు, అమరనాథ్, నాగరాజ, భాగ్యలమ్మలచే నందివాహనము, 19న జంగం శంకరప్ప అల్లుడు దొంతె శివశంకర్‌చే కళ్యాణోత్సవం, అదే రోజు రాత్రి మజరా రెడ్లచే ఏనుగు వాహనము, 20న బలిజ సంఘం వారిచే మధ్యాహ్నం రథోత్సవం, 21న అన్నం వంశస్థులచే గుర్రపు వాహనము, 22న బ్రాహ్మణసంఘంచే హంస వాహనము, ధ్వజావరోహణము, 23న రాజేంద్రరాయల్ ఆయన కుటుంబ సభ్యులచే ప్రథమ శయనోత్సవం, 24న కెవి గిరిచే ద్వితీయ శయనోత్సవం, 25న ఆలయ నౌకర్లచే ఉయ్యాలోత్సవం వంటి వాహన సేవలుంటాయని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఐటిఐ చేరడానికి దరఖాస్తులు ఆహ్వానం

**వెదురుకుప్పం, మే 8 ప్రభాతవార్త :**
పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో చేరడంకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భైరవ్ బుధవారం తెలిపారు. శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందడానికి ఆశక్తిగల అభ్యర్థులు ఐటిఐ.ఏపి.జిఓవి.ఇన్ వెబె సైట్‌లో జూన్ 10 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి పదవ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, కులధృవీకరణ పత్రం రేషన్ కార్డు, పాస్ పోర్టుసైజ్ ఫోటోతో చివరి తేదిలోపు వచ్చి ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు చివరి తేదిలోపు తమ ఒరిజనల్ సర్టిఫికేట్స్ తీసుకుని వెదురుకుప్పం ప్రాథమిక పాఠశాల ఆవరణంలోగల ఐటిఐకి హాజరై సర్టిఫికేట్లు పరిశీలన చేసుకోవాలని చెప్పారు. వెదురుకుప్పం ఐటిఐ శిక్షణ కళాశాలలో కంప్యూటర్ కోర్సు( కోఫా), డ్రస్ మేకింగ్( టైలరింగ్), మెకానికల్ డీజల్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థుల ఆశక్తిని బట్టి కోర్సులు ఎంపిక చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాలకు 9533723022, 9533394950, 9492571731 సెల్ నంబర్లు సంప్రదించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

**పాలసముద్రం, మే 8 ప్రభాతవార్త:**
పాలసముద్రం మండలం బలిజకండ్రిక చెక్‌పోస్టు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తమిళనాడు రాష్ట్రం అమ్మవారికుప్పంకు చెందిన అశోకన్(49) తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఎస్ఐ భారతి వెల్లడించిన వివరాల మేరకు అమ్మవారికుప్పం గ్రామంకు చెందిన అశోకన్ ద్విచక్రవాహనంలో ఆర్‌కె పేట వైపుకు వెళ్తుండగా తమిళనాడు కలంబాకంకు చెందిన ఇద్దరు యువకులు జస్వంత్, సాయిలు ద్విచక్రవాహనంలో ఆర్‌కె పేట నుండి కలంబాకంకు వస్తుండగా చెక్‌పోస్టు వద్ద వాహనాలు ఢీకొనడంతో ఈ సంఘటన జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో అశోకన్‌కు తీవ్ర గాయాలు కావడంతో గుడిపాల సిఎంసి ఆసుపత్రికి వైద్యం కోసం తరలించడం జరిగిందన్నారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భారతి తెలిపారు.

## 21, 22న గంగజాతర

**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**
చిత్తూరు నడివీధి గంగజాతర మే నెల 21, 22వ తేదీల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు గంగజాతర నిర్వహణకు సంబంధించి ఈ నెల 14వ తేదీ చాటింపు వేయనున్నారు.

## నాల్గవరోజు కొనసాగిన పోస్టల్ బ్యాలెట్

**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో ఇతర జిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకొన్న ఉద్యోగులు బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో నాల్గవ రోజు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. నాల్గవ రోజు పోస్టల్ బ్యాలెట్‌ను ఇతర జిల్లాల నుండి ఇక్కడికి ఎన్నికల విధులు నిర్వర్తించడానికి వచ్చిన అధికారులు, సిబ్బంది తన ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

## పోస్టల్‌బ్యాలెట్‌లో మొత్తం 2390 ఓట్లు పోలింగ్

**.తొట్టంబేడు, మే 8 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో స్కిట్ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం మొత్తం 2390 మంది వినియోగించుకోగా అత్యవసర సేవలకు వెళ్ళాల్సిన ఓటింగ్‌ను 88మంది వినియోగించుకున్నట్లు ఆర్ఓ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. నేడు కూడా పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 10గంటల నుంచి 6గంటల వరకు పోస్టల్‌బ్యాలెట్ అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుని ఓటు వేయని వారు నేడు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఓ రవిశంకర్‌రెడ్డి తెలిపారు.

## నారా భువనమ్మకు ఎంఆర్‌పిఎస్ నేతల ఘనస్వాగతం



**కుప్పంరూరల్, మే 8 ప్రభాతవార్త**
మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎ ంఎస్‌పి), ఎంఆర్‌పిఎస్ నేతలు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనమ్మకు రామకుప్పంలో ఘన స్వాగతం పలికారు. రామకుప్పం పర్యటనకు విచ్చేసిన భువనమ్మకు బందార్లపల్లి పంచాయతీ గడ్డూరు ఎస్సీ కాలనీ వరకు జెండాలు చేత పట్టుకుని ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో నేతలు దేవరాజు, రామచంద్ర, సతీష్, రమేష్, శ్రీకాంత్, భాస్కర్, హరి, రాజ్‌కుమార్, గోవిందప్ప, పాపన్న, ఉదయ్, శాంతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంకెపురంలో పలువురు తెదేపాలో చేరిక

**శాంతిపురం, మే 8 ప్రభాతవార్త**



మండలంలోని ముల్లూరు కృష్ణాపురంలో ఇరవై కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని నియోజకవర్గ పరిశీలకుడు గాజులఖాదర్ బాషా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనార్టీ నేతలు ఫైరోజ్, ఉమేర్, ప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

## చిట్రెడ్డిపల్లిలో ఘనంగా గంగజాతర



**చౌడేపల్లి, మే 8 ప్రభాతవార్త**
చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లిలో గంగ జాతరను ఘనంగా నిర్వహించారు. మంగ ళవారం రాత్రి ఉత్సవ మూర్తి గంగమ్మను నడివీధిలో నెలకొల్పి విశేష పూజలు చేసారు. రాత్రంతా మహిళలు గ్రామంలోని చుట్టుపక్క లున్న గ్రామ దేవతలను పిండి దీపాలతో ఆరాధించారు. పొట్టకూటి కోసం బయట ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ జాతరకు తరలిరావడంతో చిట్రెడ్డిపల్లిలో సందడి వాతావరణం నెలకొనింది.

## నారా భువనేశ్వరి సమక్షంలో తెదేపాలో చేరికలు



**రామకుప్పం, మే 8 ప్రభాతవార్త**
రామకుప్పం మండలం పిఎంకె తాండాకు చెందిన పది కుటుంబాలు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి సమక్షంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి నారా భువనేశ్వరమ్మ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఓం శక్తి ఆలయం నిర్మించాలని కోరగా చంద్రబాబు సిఎం అయ్యాక గ్రామంలో ఆలయాన్ని నిర్మిస్తారని భువనమ్మ హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఐటిఐలో చేరికలకు దరఖాస్తులు

**శాంతిపురం, మే 8 ప్రభాతవార్త**
స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రవేశాలకు ఆసక్తిగల వారు జూన్ 10వతేది లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నగేష్ కోరారు. మెకానిక్ డీజిల్, వెల్డర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# నేడు పోస్టల్ బ్యాలెట్ కొనసాగింపు

- కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**
ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో గురువారం సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గురువారం సైతం ఫెసిలిటేషన్ కేంద్రాలు పని చేస్తాయని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు ఆర్ఓ కార్యాలయాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాలకు వెళ్ళి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు.

**చిత్తూరులో నేడు పోస్టల్ బ్యాలెట్ కొనసాగింపు**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించడానికి కేటాయించబడిన ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎలక్షన్ కమీషన్ మరో అవకాశం కల్పించిందని చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం సైతం ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యోగులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకొని ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని ఆయన కోరారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి టౌన్, మే 8, ప్రభాతవార్త**



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వవెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డక్కిలి, బాలాయపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు వైసిపి నుండి టిడిపిలో చేరారు. వారికి పసుపు కండువా కప్పి కురుగొండ్ల రామకృష్ణ ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వైసిపి పూర్తిగా ఖాళీ అయిపోతున్నట్లు తెలిపారు. మండలంలోని పారువోలు, చింతగుంట బాలసముద్రం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. కానీ ఎమ్మెల్యేగా ఉండగా గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలకు అండగా ఉండి సేవ చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనుజ రెడ్డి, నాయకులు కోటేశ్వర్ ంరెడ్డి, పప్పు చంద్రమౌళి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

**వెంకటగిరి టౌన్, మే 8 ప్రభాతవార్త**



నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి రాంకుమార్ రెడ్డికి పట్టం కట్టాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. పట్టణంలోని ఒకటి , రెండు వార్డులలలో ఆమె పలువురిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో మాజీ సిఎం జనార్ధన్ రెడ్డి తాను ఎంతగానో అభివృద్ధి చేశామని తెలిపారు. తాము చేసిన అభివృద్ధి ఎవరు చేయలేదని చెప్పారు. 100 కోట్ల రూపాయిలతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేసినట్లు తెలిపారు. మా బిడ్డ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. ఆమె వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చెంచయ్య, కౌన్సిలర్లు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# కేంద్రప్రభుత్వ పథకాలకు జగన్ ఫొటోలు



**కోట, మే 8 ప్రభాతవార్త**
కేంద్రప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలు వేయించుకోవడం బాధాకరమని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కె.శ్రీనివాస యాదవ్ అన్నారు. బుధవారం కోట మండలం విద్యానగర్‌లోని బిజెపి నాయకుడు అమరనాథ్‌రెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంపై కేంద్రప్రభుత్వం భాగస్వామ్యంతోనే సచివాలయాల్లో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌క్లినిక్‌లు జరుగుతున్నాయని చెప్పారు. అన్ని పథకాల్లో కేంద్రప్రభుత్వం వాటా ఉందన్నారు. జగన్ బటన్ నొక్కి అందజేసే సొమ్ములో కేంద్రం నిధులు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా కొనసాగుతోందని ఆరోపించారు. అభివృద్ధిని జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా విస్మరించారని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు డమ్మీలుగా మారిపోయారని ఆరోపించారు. కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు తిరుపతి బిజెపి పార్లమెంటు టికెట్ ఇవ్వకుండా మధ్యలో వచ్చిన వారికి డబ్బుకు అమ్ముడుపోయి బిజెపి టికెట్ కేటాయించిందన్న ఆరోపణలపై విలేఖరులు ప్రశ్నించగా, సిద్ధాంతపరంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, దువ్వూరు గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ గాలి ప్రకాశ్‌రావు, మండల శాఖ అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో ఔషధ మొక్కలు పెంపకం

-ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ బిజి రాజులు

**వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త:**
మండలంలోని పెరియవరం కృషి విజ్ఞాన కేంద్రంలో నిమ్మ,చీని మొక్కలు పెంపకంతోపాటు ఔషధ గుణాలు కలిగిన మొక్కలను కూడా పెంచేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కేవికే ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ బిజి రాజులు తెలియజేశారు.బుధవారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు కేంద్రంలో ఔషధ మొక్కలు ఉన్నా ఇంకా అధికంగా వీటిని అభివృద్ధి చెందేవిధంగా చొరవ తీసుకోంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా సుగంధలకు సంబంధించి నిమ్మగడ్డి దవణం ఇంకా పలురకాలపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు.ఉద్యాన వన సాగులో ప్రస్తుతం ముద్ద బంతి సాగు అధిక దిగుబడులతో పాటు సాగు చేసే రైతులకు అధిక అదాయం వస్తున్నట్లు తెలిపారు.ఉద్యాన వన సాగు రైతులు ఎరువుల యాజమాన్యం తోపాటు పంటల యాజమాన్యం అవగాహన కలిగి ఉండాలని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకంపై మక్కువ చూపితే పంట నాణ్యత తోపాటు అధిక దిగుబడులు పొందే అవకాశం అధికంగా ఉందని తెలిపారు.

## టిడిపికి బ్రాహ్మణ సంఘాల సంఘీభావం

**సూళ్లూరుపేట, మే 8 ప్రభాతవార్త**
సూళ్లూరుపేటలోని శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీకి తమ సంఘం తరపున ఓట్లు వేస్తామని, అందుకు సంఘీభావం తెలుపుతున్నట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంను కలిసి తాము చంద్రబాబునాయుడు ప్రకటించిన బ్రాహ్మణ సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని టిడిపికి మద్దతు పలుకుతున్నామని తెలిపారు. సూళ్లూరుపే పట్టణంలోని సుమారు 300 కుటుంబాల బ్రాహ్మణులు ఏకగ్రీవంగా టిడిపికి మద్దతు పలుకుతున్నారని సంఘం అధ్యక్షులు కారంచేటి మల్లికార్జున శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

**వెంకటగిరి టౌన్, మే 8, ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అనుచరుడు, మాజీ రాపూర్ ఏఎంసి చైర్మన్ బెల్లంకొండ మస్తాన్ నాయుడు, రామ్ సాగరం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్దన్ నాయుడులతో పాటు మరో 500 మంది టిడిపి కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి వెంకటగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీ కండువా కప్పుకున్నారు. టిడిపి కంచుకోటగా ఉన్న రామ్ సాగరం దీంతో వైసిపి కంచుకోటగా మారిందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సైదాపురంలో దాదాపుగా టిడిపి కనుమరుగు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## జగన్ సియం కావాలని పూజలు



**వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త:**
త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయుకులు కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం శ్రీకాళహస్తి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న రాజ్యం రావాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు తదితరులు పాల్గోన్నారు.

# 200 మంది వైసిపిలో చేరిక

**వాకాడు, మే 8, ప్రభాతవార్త**
మండలంలోని తీర ప్రాంత గ్రామాలు నుండి బుధవారం పూడి రాయి దొరువు ఉప సర్పంచ్ బూధనం వెంకట్‌రత్నం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, వైకాపా నాయకుడు దామోదర్ రెడ్డి సమక్షంలో టిడిపి నుండి 200 మంది కాపులు, నాయకులు వైసిపిలో చేరారు. మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాలైన వైట్ కుప్పం టిడిపి కంచుకోటైన వందమంది కాపులు, చిన్న తోట, ఓడపాలెం, రాయి దొరువు నుండి సుమారు 200 మంది వైకాపా కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ కాపులను, ఈ ప్రాంత నాయకులను సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రాంతం పెద్దాయన వెంకటరత్నంకు అభినందనలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అజిత్ కుమార్ రెడ్డి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూధన్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, సర్పంచి భాస్కర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గాండ్ల కులస్తులు ఆశీర్వదించండి..ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త

గాండ్లకులస్తులు అందరు వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మహేష్‌కళ్యా ణ మండపంలో శ్రీకాళహస్తీశ్వ రాల య ధర్మకర్తల మండలి అధ్య క్షులు అంజూరుతారక శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో గాండ్లకులస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గాండ్ల కులస్తుల కుటుంబాలతో 2014 నుంచి సంబందాలు కొనసాగున్నాయని 2014లో ఓడిపోయినా 2019 గెలిచినప్పటి నుంచి గాండ్లకులస్తులు తనకు అండగా నిలచారన్నారు. ఈకారణంలోనే శ్రీకాళహస్తి టౌన్‌బ్యాంకు వైస్ ఛైర్మన్, దేవస్థానం పాలకమండలి సభ్యులుగా అదేవిధంగా మార్కెట్‌కమిటీ సభ్యులుగా గాండ్ల కులస్తులకు ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీలో కూడా కీలకమైన పదవుల్లో గాండ్లకులస్తుల్లో ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు ప్రసంగించారు. కార్యక్రమంలో గాండ్ల కులస్తుల అధ్యక్షులు బిఎం.రాజేంద్రప్రసాద్, టౌన్‌బ్యాంకు వైస్‌చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు పాలమంగళం రవి, కలత్తూరుమునిరాజ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేది ఒక్క తెలుగుదేశంపార్టీనే

శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త



సమస్యలను పరిష్కరించేది ఒక్క తెలుగుదేశంపార్టీనే అని తెలుగుదేశంపార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బిజె ప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ నాయ కులు, మొగలిరేకులు, చక్రవారం బుల్లితెర సీరియల్ నిర్మాత పల్లమాల సుధాకర్ ఆధ్వర్యం లో వివిధ కులసంఘాల నాయకులు మరియు ముఖ్యనాయకులు టిడిపి కార్యకర్తలు సుమారు 150మందితో పట్టణంలోని 17,23,24 వార్డుల్లో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.. అభివృద్ధి ప్రధాత దివంగత నేత బొజ్జలగోపాలకృష్ణారెడ్డి హయాంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధిచెందిందని అయితే వైకాపా ప్రభుత్వ పాలనలో దాచుకోవడం దోచుకోవడం తప్ప ఏమీ లేదన్నారు. ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు హడావుడిగా చేసి చేతులు దులుపుకున్నారన్నారు. అనంతరం వార్డులో ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించుకోవాలన్నారు. రాజీవ్‌నగర్‌లో ఇచ్చిన టిడ్కో ఇండ్లను పూర్తిచేయడంతో అధికార వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరుపేదలకు రూ.500, డబుల్ బెడ్‌రూంలకు రూ.లక్ష డిడిలు చెల్లించిన వారికి దిక్కులేదన్నారు. కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అపోలో టైర్స్ నజీర్‌బాషా, పగడాల సుధాకర్, వజ్రంకిషోర్, పూల.ఆనంద్ , పల్లమాల శశాంత్, బి.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# శివయ్య సేవలో పోలిమేర 2 నిర్మాత

శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి బుధవారం మన ఊరు పోలిమేర-2 నిర్మాత గౌరీకృష్ణ విచ్చేశారు. ఆయన ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించు కున్నారు. ఆయనకు దర్శనానంతరం దక్షిణా మూర్తి విగ్రహం వద్ద స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందిం చారు. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడు తూ తమసినిమాకు దాదాసాహెబ్‌పాల్కే అవార్డు రావడం సంతోషంగా ఉంద న్నారు.

# చంద్రగిరి సర్పంచ్ రూప రామమూర్తి టిడిపిలో చేరిక

## సర్పంచ్ వెంట 5 మంది వార్డు సభ్యుల రాక



చంద్రగిరి, మే 8 ప్రభాతవార్త:

చారిత్రాత్మక చంద్రగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముద్ది కుప్పం రూపరామమూర్తి బుధవారం టిడిపిలో చేరారు. నియోజకవర్గ కేంద్రం, చంద్ర గిరి పంచాయతీ ఎస్సీ రిజర్వుడ్ కేటగిరిలో సర్పంచ్‌గా విజయం సాధించిన రూప రామమూర్తి దంపతులు గత కొంత కాలంగా పంచాయతీ కార్యాలయానికి దూరంగా వున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వైసిపిని వీడిన సర్పంచ్ దంపతులతో పాటు తమ వెంట వచ్చిన మరో 5 మంది వార్డు సభ్యులు రేఖ, లక్ష్మి భార్గవి, ప్రవీణ్, సాబీర, సుదర్శన్‌లకు టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని పార్టీ కండువాలను మెడలోవేసి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ దంపతులు టిడిపిలో చేరడం పట్ల సర్వత్రా చర్చనీయాంశమయ్యింది.



# టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా "శానంబట్ల సురేష్‌రెడ్డి"

చంద్రగిరి, మే 8 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా (పార్లమెంట్) అధికార ప్రతినిధిగా శానంబట్లకు చెందిన ముడిపల్లి సురేష్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ బుధ వారం ప్రకటించారు. వైసిపి ను ండి టిడిపిలో చేరిన సురేష్ రెడ్డి పార్టీ బలోపేతానికి చురుగ్గా పనిచేస్తున్నారు. ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సూచనల మేరకు ఆయనను జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ సి.ఆర్.రాజన్ ఉత్తర్వులు ఇచ్చారు.

# సంతకు ఆటోను ఫ్రీగా నడుపుతా

విజయపురం, మే 8 ప్రభాతవార్త:



మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్‌లో ప్రతి బుధవారం వారపు సంత నిర్వహిస్తున్నారు. మండలంలో ఎన్నికల ప్రచారం పోటాపోటీగా సాగుతోంది. కానీ మండలంలోని కళియంబాకం గ్రామానికి చెందిన తెలుగు యువత నలుగురు సంతకు ఫ్రీగా ఆటో నడుపుతానని టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ గెలిపించండంటూ ప్రచారం నిర్వహించడం అందరిని ఆకట్టుకున్నారు. మహిళలు టీడీపీని ఆదరించాలని కోరడంతో కచ్చితంగా భానుప్రకాష్‌ని గెలిపిస్తామని హామీ ఇచ్చారని యువకులు తెలిపారు.

# జనసేనలో చేరిన బిల్డర్ ఈశ్వర ప్రసాద్



తిరుపతి కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త

చెన్నారెడ్డి కాలనీకి చెందిన బిల్డర్ ఈశ్వర ప్రసాద్ జనసేనలో చేరారు. ఈయనతో పాటు వందమంది జనసేనలో చేరారు. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివా సులు, టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మలు పాల్గొన్నారు. ఈశ్వర ప్రసాద్‌కు పార్టీ కండువా కప్పి ఆరణి శ్రీనివాసులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, ఊక విజయ్ కుమార్, సరితా నాగరాజు, కేవి రమణతో పాటు ప్రకాష్, ధర్మారెడ్డి, పి. దిలిప్, కుమార్, రాధిక, ఆదిలక్ష్మి , దిలీప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల వారికి పెన్షన్

నగరి, మే 8 ప్రభాతవార్త:



నగరి నాయి బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశం గౌరవనీ యులైన నాయి బ్రాహ్మణ ఫెడ రేషన్ మాజీ అధ్యక్షుడు వినుకొం డలో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిం ది. నగరి, పరిసరా ల నాయి బ్రాహ్మణులు సభ్యులు పాల్గొని వారి సమస్యలు వినిపించుకు న్నారు. ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని హామీ ఇచ్చారు. నాయిబ్రాహ్మణులు ఇంటి స్థలాలు కమిటీ హాలు త్యాగరాజు స్వామి దేవాలయం కళాకారులు గుర్తింపు కార్డు కళాకారులకు పెన్షన్, 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ నాయిబ్రాహ్మణులందరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు జ్యోతినాయుడు, డిస్టిక్ లీడర్ సెల్ అధికార ప్రతినిధి కె.సోమసుందరం, నాయిబ్రాహ్మణ సంఘం నగరి అధ్యక్షుడు పాలని వేలు, వాసు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ఎంసీబీ ట్రిప్ కావడంతో వీధి దీపాలు వెలగలేదు

**– తిరుపతి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి**


తిరుచానూరు, మే 8 ప్రభాతవార్త:

తిరుపతి పట్టణ పరిధిలోని మంగళం రోడ్డులో వీధి దీపాలు నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని, ఎంసీబీ ట్రిప్ అయిన కారణంగా వీధి దీపాలు కొంత సమయం పాటు వెలగలేదని ఏపీఎస్ పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తిరుపతి పట్టణ పరిధిలో మంగళవారం రాత్రి రోడ్‌షోను నిర్వహిస్తున్న సమయంలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఆయన స్పందిస్తూ లీలామహల్ ప్రాంతంలో వీధి దీపాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎంసీబీ ట్రిప్ అవడంతో వీధి దీపాలు కొంత సమయం పాటు వెలగలేదని తెలిపారు. మున్సిపల్‌కార్పొరేషన్ అధికారులు వెంటనే సమస్యను గుర్తించి వీధి దీపాలను ఆన్ చేశారని, లీలామహల్ మినహా రోడ్‌షో కొనసాగిన మిగిలిన ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతూ ఉన్నాయని వివరించారు. రోడ్‌షో నిర్వహణ సమయంలో విద్యుత్ శాఖ నుంచి విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబరు 1912 కాల్‌చేసి, విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేయాలి

**– తహసీల్దార్‌కు టీడీపీ వినతి**

నగరి, మే 8 ప్రభాతవార్త:



నగరి నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయాలని తహసీల్దార్‌ని కలసి వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అనారిక చర్యగా రైతులు పైన భూ స్వాములు పైన భూ హక్కు దారులైన వారిపై కక్ష సాధింపు భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. ఎప్పుడు లేని విధంగా దుర్మార్గపు చర్యగా ప్రభుత్వం తీసుకున్న ఈ చట్టాన్ని వెంటనే తొలగించాలని నగరి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు రమేష్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతినాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసన్, మాజీ కార్యదర్శి గుణశేఖర్, నాయకులు కేశవులు, రమేష్, కృష్ణారెడ్డి, నగరి పేట శంకర్, జ్యోతి, దొరస్వామి, వీజీ శేఖర్, గోపినాయుడు, రాజీవ్ నగర్ మనీ, ఆకుల అశోక్, ఎల్.కె.నాయుడు, మణికుమార్, మొదలైన వారు పాల్గొన్నారు.

# టిడిపికి...ప్రజల నుండి అపూర్వ స్పందన

**–టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డి**

తిరుపతిరూరల్, మే 8 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలంలో తెలుగు దేశం పార్టీకి అపూర్వ స్పందన లభిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వా హక కార్య ధర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం దుర్గసముద్రం గ్రామ పంచాయతీ అడపారెడ్డిపల్లిలో పులివర్తి నాని విజయానికి కృషి చేయాలని దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల్లో వైకాపా పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైతుందని, టిడిపి పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. చంద్రగిరి అభివృద్ధి పులివర్తి నానితోనే సాధ్యమని, అందరూ నానికి సపోర్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రహ్లాదరెడ్డి, వెంకటమునిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పట్టాభిరెడ్డి, అమర్నాధరెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ళ పెళ్ళి ఆత్మీయ సమావేశంలో సన్మానం

శ్రీకాళహస్తి,మే 8 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాం నుంచి నమ్మిన బంటుగా ఉన్న కల్యకూరు రాంబాబునాయుడు 60ఏళ్ళ పెళ్ళి సందర్భంగా బుధవారం ఓ ప్రవేటు కళ్యాణ మండపంలో దంపతులను సత్కరించారు. వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన రాంబాబునాయుడు దేవదాయశాఖలో పని చేసే వారు. అయితే గోపాలకృష్ణారెడ్డికి అనుంగ అనుచరుడుగా ఉన్న రాంబాబునాయుడు ఎన్నికల సమయంలో కీలకంగా వ్యవహారించే వారు. గోపాలకృష్ణారెడ్డితో సహాచర్యంతో రాంబాబునాయుడు తన దేవదాయశాఖలోని ఉద్యోగానికి రాజీనామ చేసారు. బొజ్జల కుటుంబంలో ఓ సభ్యుడుగా ఉన్న రాంబాబునాయుడు 60 సంవత్స రాలు అయిన సందర్బంగా వెలమనాయుడు సామాజిక వర్గం ఆత్మీయ సమావేశంలో రాంబాబునాయుడు, ఆతన సతీమణి చెంచులక్ష్మిలను తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డిలు సభావేదిక మీద సత్కరించారు. వేదిమ మీద ఉన్న వక్తలు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

# ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు



**రిటర్నింగ్ ఆఫీసర్ అథితి సింగ్**

తిరుపతి కార్పొరేషన్, మే 8 ప్రభాతవార్త

తిరుపతి నగరంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంటు న్నామని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అతిధి సింగ్ తెలిపారు. బుధవారం అర్బన్ ఎంఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో తిరుపతి రిటర్నిర్ ఆఫీసర్ అథితి సింగ్ విలేకరులతో మాట్లాడుతూ మే 13న జరిగే పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. మంగళవారం వరకు ఎన్నికల డ్యూటి ఓటర్లు 3545 మంది, ఎమర్జెన్సీ సర్వీసుల ఓటర్లు 99 మంది పోస్టల్ బ్యాలెట్‌ను, 84 మంది ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని, మరి కొంత మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నట్లు ఆర్వో తెలిపారు. మే 13వ తేది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 302503 మంది ఓటర్లుగా వున్నారని, ఇందులో 152622 మంది స్త్రీలు, 149846 మంది పురుషులు, ఇతరులు 35 మంది ఓటర్లుగా వున్నారని ఆర్వో తెలిపారు. తిరుపతి అసెంబ్లీ పరిధిలో మొత్తం 274 పోలింగ్ బూతులు ఉన్నాయని, 323 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 314 మంది ఏపిఓలుగా, 1231 మంది ఓపిఓలుగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తారని, అదే విధంగా 128 మంది మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. 274 పోలింగ్ కేంద్రంలోను, బయట కూడా వీడియోలు చిత్రికరించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, త్రాగునీరు, లైటింగ్, ర్యాంపులు, వీలు చైర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా సిబ్బంది విధుల్లో ఉంటారని, అవాంచనీయ సంఘటనలు ఎక్కడైన జరిగితే చట్టప్రకారం క్రిమినలు కేసులు నమోదు చేస్తామని, ఓటర్లు తమ గుర్తింపు కార్డులతో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అథితి సింగ్ తెలిపారు.

# టీడీపీ గూటికి పాతార్కాడు వైస్ సర్పంచ్



విజయపురం, మే 8 ప్రభాతవార్త:

మండలంలోని పాతార్కాడులో వైస్ సర్పంచ్ రమేష్‌యాదవ్ చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సమక్షంలో బుధవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని ఆమగుంటలో వైసీపీ నాయకుడు దిలీప్‌కుమార్ టీడీపీ నాయకులు లక్ష్మిపతిరాజు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో సురేష్‌రాజు, కుమార్, సతీష్‌కుమార్, మునిరత్నంనాయుడు, చలపతినాయుడు, మోతీలాల్, నరేష్, పాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

## Format C-1

(for candidates to publish in Newspapers, local TV channels or cable networks

**DECLARATION ABOUT CRIMINAL CASES**

( As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Madhusudhan Reddy Biyyapu, resident of Door No.15-507/6, A.M.Puttur, Panagal, Srikalahasti town, Chittoor District, Andhra Pradesh, Pin 517644.**

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party**
(Independent candidates should write "Independent" here) *

Name of Election: **General Elections to the Legislative Assembly - 2024**

Name of constituency : **168- Srikalahasti Assembly Constituency**

I Madhusudhan Reddy Biyyapu (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No | Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|---|
| 1. | Hon'ble AJCJ Court, Srikalahasti. | C.C.No.661 of 2022 Dated 02.03.2017 | Pending Trial | Under Sections 341, 153-A, 290 r/w.34 I.P.C. Wrongful restraint, Promoting enmity between different groups on grounds of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to maintenance of harmony and Public nuisance with common intention. |
| 2 | Hon'ble XLII A.C.M.M. Court at Bangalore City | C.C.No.8013 /2022 Dated 22.11.2017 | Pending Trial | Under Section 138 of N.I.Act. Dishonor of cheque |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of order(s) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

* In the Case of election to Council of election to Legislative Council by MLAs, Mention the election concerned in place of name of constituency.

Sd/- xxxxxx
**Madhusudhan Reddy Biyyapu**

## Format C-1

**(for candidate to publish in Newspapers, TV)**

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of Candidate - **KURAPATI SYAMDHAN S/O LATE KURAPATI DANAIAH, Prabhagiripatnam, Podalakur Mandal, SPSR Nellore Dist.-524345, A.P.**

Name of Political Party : **AIHRA NATIONAL PARTY (ANP)**

Name of the Election: **Election to the House of the People**

Name of the Constituency: **23 - TIRUPATHI PARLIAMENTARY CONSTITUENCY**

**I, KURAPATI SYAMDHAN** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | | | | |
|---|---|---|---|---|
| (a) | FIR No. with name and address of Police station Concerned | Syamdhan Kurapati FIR No.102/2018, Podalakur PS | NIL | NIL |
| (b) | Case No. with Name of the Court | Addl. Judicial Magistrate of 1st Class, Gudur Charge sheet filed PRC No.16/2020 | NIL | NIL |
| (c) | Section(s) of concerned Acts/Codes involved (give no, of the Section, e.g. Section...... of IPC, etc.) | 147, 148, 447, 427, 379, 307 354, 387, 385, 506, R/W 511 149 IPC | NIL | NIL |
| (d) | Brief description of offence | 447-Trespass, 307-Attempt Murder, 427-Forcibly Trespass 506-Criminal Intimidation, 379-Theft | NIL | NIL |

**Sd/- KURAPATI SYAMDHAN**
23-TIRUPATI Parliamentary Constituency

# అసత్య ఆరోపణలపై ప్రమాణానికి సిద్ధమా!

**- వైకాపా అభ్యర్థి ఎర్రచందనం స్మగ్లర్ అని అందరికి తెలుసు! - తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు ఫైర్**



విలేకరులతో మాట్లాడుతున్న తెలుగుదేశం అభ్యర్థి గురజాల

చిత్తూరు, మే 8 ప్రభాతవార్త: తనపై సోషల్ మీడియా వేదికపై వైకాపా అభ్యర్థి, ఆయన అనుచరులు అసత్య ట్రోలింగ్ చేస్తున్న వాటిపై తాను కాణిపాకం దేవస్థానంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా వున్నానని చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు అన్నారు. చిత్తూరులోని తన నివాసంలో గురజాల జగన్మోహన్‌నాయుడు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ జరుగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం విజయం సాధిస్తుందని, ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సోషల్ మీడియా వేదికపై తనపై బురద చల్లే రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా అభ్యర్థి, ఆయన అనుచరులు తనపై ఆధారాలు లేని వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని, వారు విమర్శిస్తున్న వాటిపై తాను కాణిపాకం దేవాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా వున్నానన్నారు. తాను ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక అక్రమ రవాణా, లాటరీ విక్రయాలు, పేకాట తదితరాలు చేసి అక్రమంగా సంపాదించలేదని, వైకాపా అభ్యర్థి ఈ విషయాలపై ప్రమాణం చేయగలరా! అని సవాల్ విసిరారు. ఎన్నికల అధికారులకు సమర్పించిన అఫిడవిట్‌లో వైకాపా అభ్యర్థిపై స్మగ్లింగ్, వన సంపద దోపిడి, మల కల్లోలాలు తదితరాలు కలిపి మొత్తం 14 కేసులు వున్నాయన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు మాట్లాడుతూ వైకాపా అభ్యర్థి ఓటమి భయంతో ఫ్రష్టేషన్ పట్టుకొందన్నారు. వైకాపా అభ్యర్థి అక్రమార్జనతోనే వైకాపా అభ్యర్థిత్వం దక్కించుకొన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హుందాగా రాజకీయం చేయడం వదలి నీచ రాజకీయాలు చేస్తున్న వైకాపాకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పల్లెంటి సునీల్‌కుమార్, బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, జనసేన అసెంబ్లీ కన్వీనర్ దయారాం, మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు అశోక్ ఆనంద్ యాదవ్, జనసేన నాయకులు ఆరిఫ్, బీసీ నాయకులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనంతో మమేకం - శ్రేణులకు దిశానిర్దేశం

**చురుగ్గా ఇంటింటికి బొజ్జల కార్యక్రమం**

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)



రేణిగుంటలో ఆఖండ స్వాగతం పలుకుతున్న దృశ్యం

శ్రీకాళహస్తి ప్రజలు తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డికి ఘనస్వాగతాలు పలుకుతున్నారు. గ్రామాల్లోనూ, పట్టణంలో బ్రహ్మరథం పడుతున్నారు. గతం కన్నా సుధీర్‌రెడ్డిలో మార్పు కనబడుతుంది. గెలుపే లక్ష్యంగా జనంతో మమేకమౌతున్నారు. ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తు న్నారు. వరాల జల్లులు కురిపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని మరో 20 సంవత్సరాల పాటు పరిపాలించే విధంగా సేవలందించగలమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని సంఘాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించిన ఆయన 'పోల్ మేనేజ్‌మెంట్'పై దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు తన అనుచరులతో సమాలోచనలు చేస్తూ ఎదుటి పక్షం ఎత్తులను అంచనా వేసుకకుంటూ ప్రచారాల్లో పరుగులు తీస్తున్నారు. ఏ మాత్రం అలక్ష్యం చేయక రోజులో చంద్రబాబునాయుడుచెప్పినట్లు 18 గంటలు పని చేస్తున్నారు. ఉదయం 6గంటలకే గ్రామాల్లో దర్శన మిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో మూల స్థంభాలుగా మారిన వారితో వేకువ జామునే నేటి ప్రణాళికలను చర్చించుకొని తాను పరుగులు తీస్తూ ఈ నెల 14వరకు తమ అనుచరుల్ని పరుగులు తీయించుటకు ముందడుగు వేస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆయన ప్రచారాల్లో పాల్గొంటూ మిత్రపక్షాలతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటున్నారు.

**రేణిగుంటలో బ్రహ్మరథం:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లున్న ప్రాంతం శ్రీకాళహస్తిపట్టణం తరువాత రేణిగుంట. ఇక్కడ సుమారు 63 వేలు. ఇక్కడ తెలుగుదేశం పార్టీకి గతంలో ఓట్లు బాగా తగ్గాయి. అయితే ఈ సారి అలాంటి వాతావరణం రాకూడదని ఇప్పటికే సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి పర్యటించి ఇంటింటికి బొజ్జల కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం ఈ మండలంపై సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పూర్తిగా దృష్టి సారించారు. అవసరమైన చోటు అభ్యర్థి సుధీర్‌రెడ్డియే పర్యవేక్షిస్తున్నారు. బిజి కార్యక్రమాల్లో కూడా ఆయన కార్యకర్తలకు, ఓటర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సురప్పకట్టం, గాజులమండ్యం, అద్దూరు పంచాయతీ లోని వివిధ గ్రామాల్లో పర్యటించారు.

**వెలమ ఆత్మీయ సమావేశం:**

పట్టణంలోని చెన్నై-నాయుడుపేట రోడ్డులోని ఓ కళ్యాణమండపంలో వెలమనాయుడు సామాజిక వర్గానికి చెందిన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థి సుధీర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి, తల్లి బొజ్జల బృందమ్మలు కూడా పాల్గొన్నారు. మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ జయచంద్రనాయుడు, లక్కమనేని మధునాయుడు సారధ్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కళ్యాణమండపం, ప్రత్యేక కాలనీకి స్థలం కోరారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మీకు సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తూ అంతేకాదు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు.




శ్రీకాళహస్తిలో వెలమ నాయుడు సామాజిక వర్గంతో ఆత్మీయ సమావేశం

## దగ్గుమళ్ల సేవలను ప్రశంసించిన మోదీ

**- అభినందిస్తూ లేఖ రాసిన నరేంద్రమోడీ**




దగ్గుమళ్ల ప్రసాదరావును అభినందిస్తున్న నరేంద్రమోడీ

చిత్తూరురూరల్, మే 8 ప్రభాతవార్త: ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు సేవలను దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. సామాజిక సేవలో నేను సైతమంటూ ముందున్న ప్రసాదరావునడు అభినందిస్తూ మోదీజీ స్వయంగా లేఖ రాసారు. ప్రసాద్‌రావు సేవలు దేశానికి అవసరమని చెప్పిన మోదీ అనతి కాలంలోనే చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఆర్థిక వేత్తగా, సామాజిక అంశాలపై పట్టున్న దగ్గుమళ్ల గెలుపు చిత్తూరు పార్లమెంటుకు అవసరమన్నారు. దగ్గుమళ్లను గెలిపిస్తే చిత్తూరు పార్లమెంట్ ప్రగతి వైపు పడుస్తుందని మోడి లేఖలో అభిప్రాయపడ్డారు. ఈ నేపధ్యంలో దేశ ప్రధాని నరేంద్రమోడి అబినందనలు అందుకున్న ప్రసాదరావు గెలిపంచుకోవడం చిత్తూరు పార్లవమెంట్ ప్రజలు బాధ్యతగా తీసుకొని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మేధావి వర్గం కోరుతోంది.

## 50 మామిడి చెట్లు నరికివేత

**- ఘటన పై పోలీసులకు ఫిర్యాదు**



వెదురుకుప్పం, మే 8 ప్రభాతవార్త : 50 మామిడి మొక్కలు చెట్లు నరికివేత పై వృద్ధ రైతు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .... మండలంలోని మాంబేడు సచివాలయం పరిధిలోగలమాంబేడు ఏఏడబ్ల్యూకు చెందిన క్రిష్ణయ్య మామిడి మొక్కలు గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారని ఫిర్యాదు చేశారు. మామిడి చెట్లు నరికి వేసి తనకు తీవ్ర నష్టం కలుగజేశారని రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విచారణ చేసిచెట్లు నరికి వేసిన దుండగులను అరెస్టు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతికి సైన్స్ విద్యార్థులే చుక్కాని

**ఎస్వీయూ విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి**

తిరుపతి క్రీడ, మే 8 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల దినోత్సవ వేడుకలు బుధవారం శ్రీనివాస్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గత దశాబ్ద కాలంగా ఆగిన కళాశాల దినోత్సవ వేడుకలు మళ్ళీ ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రారంభమయ్యాయి. కళాశాల దినోత్సవ వేడుకల సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య తులసి రామకృష్ణ రెడ్డి 2023 - 2024 విద్యా సంవత్సరంలో సైన్స్ కళాశాలలో జరిగిన పరిశోధనలు, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల వివరాలు తెలియజేసారు. ఎస్వీయూ సైన్స్ కళాశాల ఆచార్యులు 124 జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాత్ర సమర్పణ చేశారని, 24 అవార్డులు ఆచార్యులు పొందారని, 206 పేపర్స్, 7 పేటెంట్స్ పొందారని తెలిపారు. పూర్వ విద్యార్థుల అందజేసిన ఆర్థిక సహకారాన్ని కూడా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీయూ సైన్స్ కళాశాల పరిశోధనలో, అభివృద్ధిలో, పేటెంట్స్ విషయాల్లో విశ్వవిద్యాలయంలో ముందంజలో వుందని కితాబిచ్చారు. సైన్స్ విద్యార్థులు చురుకుదనంలో మేధస్సులో ముందు వరుసలో వుండడమే కాకుండా, సాంస్కృతిక కార్యక్రమాల భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. న్యాక్ ఉత్తమ గ్రేట్ సాధించడంలో సైన్స్ కళాశాల చూపిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి అతిథులుగా పాల్గొన్నారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్స్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ మొదలైన క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు అతిథులు మెమొంటోలు అందజేసారు. మధ్యాహ్నం సైన్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ప్రధానికి కలంకారి కళాఖండాన్ని అందించిన కోలా



శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త : చిత్తూరుజిల్లా పర్యటన సందర్భంగా బారత ప్రధాని నరేంద్రమోదీ కలికిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్‌కు వేదిక మీదకు ఆహ్వానం లభించింది. బహిరంగ సభలో ప్రధాన మంత్రికి కోలా ఆనంద్‌కుమార్ శ్రీకాళహస్తిలో ప్రఖ్యాతి గాంచిన కలంకారి కళాఖండాన్ని అందించి ప్రధాన్యతను వివరించారు. బిజెపి ఒకేంద్రంలోని నాయకులతో ఎంతో సన్నిహితంగా మెలిగే కోలా ఆనంద్‌కుమార్ ప్రస్తుతం శ్రీకాళహస్తి ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి గెలుపుకు తమ వంతు కృషి చేస్తున్నారు. బిజెపి నాయకులతో అత్యంత సన్నిహితంగా మెలిగే కోలా ఆనంద్‌కుమార్‌కు ప్రధాని వేదిక మీద అవకాశం దక్కింది.

**CHANGE OF NAME**

I, **SHAIK ABDULKHUDDUS** (Old Name) R/at 15/10, Thimmasamudram, T Sundupalli, Annamayya Dt, AP, Passport No. M4480829. Have changed my name to **SHAIK ABDULKUDHUSH** (New Name) S/O SHAIK MAHABOOB BASHA.

**FORMAT C-1**

**(For candidate to publish in Newspapers,TV)**

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **K. MURALI MOHAN KALIKIRI, Son of ANNAIAH K KALIKIRI, D.No. 2-62 , Godugu Chintha Village, Venuthana Palle Post, Puthalapattu Mandal, Chittoor District, Pin 517112.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION - 2024 (ASSEMBELY, ANDHRA PRADESH)**

*Name of Constituency: **173 - PUTHALAPATTU (SC)**

I, **K. MURALI MOHAN KALIKIRI** (Name of candidate) a condidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl. No. | Name of the Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | I Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. No.140 of 2023 Dated: 27.07.2023 of Yadamari Police Station (Accused No.2) C.C.No.1581/2023 | S.S.to Accused | Section 341 R/W 34 IPC |
| 2. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. No.118 of 2023 Dated: 06.08.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C. No.1652/2023 | S.S.to Accused | Section 188, 341 R/W 34 IPC |
| 3. | PRL Junior Civil Judge Cum Judicial Magistrate of I Class Chittoor. | F.I.R. No.198 of 2023 Dated: 31.08.2023 of Bangarupalyam Up-grade Police Station (Accused No.1) C.C. No.1941/2023 | S.S.to Accused | Section 143, 341, 186, 505 (1) B, 506 R/W 149 IPC |
| 4. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. No.151 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Aacused No.1) C.C.No.1853/2023 | S.S.to Accused | Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC Section 3 PDPPA |
| 5. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. NO.152 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No.1855/2023 | S.S.to Accused | Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA |
| 6. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. NO.153 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No. 1858/2023 | S.S.to Accused | Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA |
| 7. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. No.154 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Aacused No.1) C.C.No.1856/2023 | S.S.to Accused | Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC Section 3 PDPPA |
| 8. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. NO.155 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No.1699/2023 | S.S.to Accused | Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA |
| 9. | II Addl. Judicial Magistrate of I Class Chittoor | F.I.R. NO.157 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No. 1857/2023 | S.S.to Accused | Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA |
| 10. | II Addl.Judicial Magistrate of I Class, Chittoor | F.I.R. No.131 of 2023 Dated: 11.09.2023 of Thavanam palli Police Station (Aacused No.12) P.R.C.No.05/2024 | S.S.to Accused | Section 304 II IPC |
| 11. | Not Applicable | F.I.R. NO.150 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station | - | Section 151 Cr.P.C |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court &date(s)of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**Sd/- K. MURALI MOHAN KALIKIRI**
173 - PUTHALAPATTU (SC) Constituency